# నిన్ను ప్రేమించాను

గుమ్మడి రవీంద్రనాథ్



విజయవాడలోని మహాత్మాగాంధీ రోడ్డంతా పోలీసు దిగ్బంధంలో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇంకొన్ని నిమిషాల్లో ఆ రోడ్డు మీదుగా వెళ్ళి,, నగర శివార్లలో నిర్మించబడిన ఒక అత్యంత అధునాతన భవంతిని ప్రారంభించనున్నారు. అదీ ఆ ట్రాఫిక్ మళ్ళింపు, పోలీసు బంధోబస్తుల వెనక కారణం.

ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి నోచుకోనున్న ఆ భవంతి దగ్గర కూడా భద్రతా ఏర్పాట్లు భారీగా ఉన్నాయి.

ప్రతి పనినీ పర్యవేక్షిస్తూ, అంతా సజావుగా జరిగేలా చూడ్డంలో తల మునకలై, టెన్షన్‌గా ఉన్నాన్నేను. "సీ.ఎం.గారు గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరా సర్!" ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాతో చెప్పాడు. నన్ను చేయటానికన్నట్టు, సరేనన్నట్లు తల పంకించాను. ఓసా ప్రతిష్ఠాత్మకంగా నిర్మితమైన ఆ భారీ కట్టడం వైపు చూశాను. కన్నుల్లో ఏదో కాంతి. ఆ కాంతిలో చాలా ఏళ్ళ క్రితం న గతం....

* * *

బ్యాంకు నుంచి వస్తుంటే, దార్లో ఒక చోట కాలేజీ విద్యార్థిను కొందరు నా బైక్‌కి ఎదురుగా వచ్చారు. బ్రేక్ వేసి వాళ్ళేదో క్యాన్సర్ బాధితుల సహాయార్థం సేకరిస్తున్నట్లున్నారు. "సర్! ప్లీజ్..." అంటూ ముగ్గుర దగ్గరకు వచ్చారు. "ఏ కాలేజ్?" అడిగాను. ఆ ముగ్గుర్

చుడీదార్ వేసుకున్న అమ్మాయిన్ని చూసిన మరుక్షణం నా మనసదోలా అయిపోయింది. ఇంతవరకూ ఎప్పుడూ ఎక్కడా చూడని అందం ఆ అమ్మాయిలో నాక్కనిపించింది. ఊహుఁ... అలాక్కాదు చెప్పాల్సింది. ఎప్పటి నుంచో నాకే తెలీకుండా, నా హృదయం వెతుకుతున్న, నా మనసు స్వప్నిస్తున్న ఆడపిల్ల ఈమే అనిపించింది.

"సిద్దార్థ ఉమెన్స్ కాలేజీ..." ఆమె జవాబు చెప్పింది. గడ్డం మొన మీద చిన్న పుట్టుమచ్చ ఉందామెకు. ఆమె గొంతు కూడా చాలా బావుంది. జేబులో చెయ్యి పెట్టాను. ఆమె వంక చూస్తూనే, యాభయ్యో, వందో తెలీదు, ఏదో నోట్ చేతికందింది. బాక్స్‌లో వేశాను.

"థ్యాంక్యూ సర్" అందా అమ్మాయి సంతోషంగా నవ్వుతూ. దోసెడు సంపెంగలు ముఖం మీద ఎవరో చల్లినట్లనిపించింది ఆమె నవ్వు.

"హలో!" పిలిచాను. ఆమె వెనక్కు తిరిగింది.

"మీ పేరు?" అడిగేశాను ధైర్యంగా.

"నన్నా?" అన్నట్లు అనుమానంగా చూసింది.

మిమ్మల్నే అన్నట్లు కనుబొమలెగరేశాను. ఓ క్షణం తటపటాయింపుగా చూసి చెప్పింది

"సరయు".

* * *

కాలేజ్ క్యాంపస్...

లంచ్ బ్రేక్‌లో కాలేజ్ బయటున్న ఒక స్టేషనరీ షాప్‌కి వచ్చింది సరయు, ఫ్రెండ్స్‌తో కలిసి. షాపతనికి తనక్కావలసిన బుక్స్ గురించి చెబుతుంటే రవళి ఆమె భుజం మీద తడుతూ "ఏయ్! సరయూ! అటు చూడు" అంది గుసగుసగా. సరయు అటు చూసింది. "నిన్న నీ పేరడిగాడే అతను..." రోడ్‌కి అవతలి ప్రక్కన బైక్‌ని ఆనుకుని నిల్చుని ఉన్న నన్ను చూసింది సరయు. లోకంలోని సంతోషాన్నంతా ఆ అమ్మాయి కళ్ళల్లోనే కూరినట్టు, ఎప్పుడూ నవ్వుతున్నట్లే ఉంటాయి సరయు కళ్ళు మిలమిలా మెరుస్తూ. పుస్తకాల షాపు వాడికి డబ్బు చెల్లించి తిరిగి కాలేజీ వైపు వెళ్తున్నారు వాళ్ళు. సరయుది చాలా పొడుగాటి జడ. జడ చివర్న కుచ్చుగా వదిలేసి రబ్బర్ బ్యాండ్ పెట్టుకుంది. కోడెత్రాచులా పొడుగ్గా, గ్రేస్‌ఫుల్‌గా ఉందా జడ. తేనె మేఘం లాంటి జఘనభాగం, చుడీదార్‌లోసైతం చాలా షేప్లీగా ఉంది. చున్నీ చాటున ఎప్పుడూ వాడిపోని ఆమని లాంటి వక్షం. ఆమె అచ్చం బాపు బొమ్మలా ఉంది. గబగబా అడుగులువేసి ఆమెని సమీపించాను. "హలో" పిలిచాను. "చెప్పండి" ఆగి అడిగింది సరయు.

"ప్లీజ్ డోంట్ మిస్టేక్ మీ... నేనేదో ఆడపిల్లల కాలేజీ చుట్టూ తిరుగుతూ సైట్ కొట్టే రోడ్ రోమియోనని అనుకోవద్దు. బట్... ఈ రోజు మాత్రం మీ కోసమే వచ్చాను...."

"ఎందుకు?"

"నిన్న మిమ్మల్ని చూసిన దగ్గర్నుండీ, నా మనసుకు అదోలా అనిపిస్తోంది. అయ్ థింక్, అయ్ లవ్ యూ, ఇదేంటి సినిమా లుక్‌గా ఒక్కసారి చూడగానే ఇన్‌స్టంట్‌గా ప్రేమెలా పుట్టుకొస్తుంది అనుకోకండి. నిజం" సరయు స్నేహితురాళ్ళు నవ్వుకుంటున్నారు నా మాటలు, అవస్థా చూసి.

"నా పేరు రవి. జి. రవి. మొన్నీ మధ్యనే బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్‌గా సెలెక్టయ్యాను"

"నాకీ ప్రేమ మీద నమ్మకం లేదు. సారీ!" వెళ్ళిపోబోయింది సరయు.

"ఏవండీ! నేనేదో మీతో సరదాగా సినిమాలకీ, పార్కులకీ తిరగాలని కాదు, ఈ విషయం చెబుతోంది. మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను. ఇఫ్ యు ఎగ్రీ..."

వారం తర్వాత మళ్ళీ కలిశాను సరయుని కాలేజీ దగ్గరే. ఈ సారి తను కూడా కొంచెం మాట్లాడింది.

"నాకప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదండీ!" పువ్వుల్లో లభించని కొత్త రకం తేనెని నింపుకున్నట్లు ఎర్రగా మిలమిలా మెరుస్తున్న ఆమె పెదవుల్లోంచి వెలువడుతున్నాయి ఆ మాటలు... "అసలా మాటకొస్తే పెళ్ళి చేసుకోవాలని కూడా లేదసలు నాకు. టెన్నిస్ అంటే నాకు ప్రాణం. అంటే వేరెవరో ఆడుతుంటే చూడడం కాదు. ఆడడం, జాతీయ స్థాయిలోగుర్తింపు తెచ్చుకోవాలన్నది నా కల. అదీ కాకుండా, మీ వాళ్ళు మా వాళ్ళు పెళ్ళికి ఒప్పుకుంటారో లేదో తెలీదు..."

"నన్ను పెళ్ళి చేసుకోవటం మీ క్రీడాభిమానానికి ఏ మాత్రం అడ్డు కాదు. అయ్ ప్రామిస్. మీ చదువు, మీ అభిలాష రెండూ నిరాటంకంగా సాగించవచ్చు. ఇక పెద్దవాళ్ళ విషయం అంటారా... అవన్నీ నేను చూసుకుంటాను." చెప్పాను సంతోషంగా. ఆమెలో ఆ మాత్రం సానుకూలత కనిపించినందుకే గుండె పొంగిపోయింది.

* * *

మర్నాడు ఉదయం ఇంట్లో అమ్మతో చెప్పాను. చేస్తున్న పని ఆపి నా వంక ఆశ్చర్యంగా చూసింది అమ్మ. "మీ నాన్నగారు నీ కోసం చాలా పెద్ద సంబంధాలు చూస్తున్నారు. ఇప్పుడిది తెలిస్తే..." అమ్మ ఆశ్చర్యంతో, ఆందోళన మిళితమై ఉందని తెలిసింది నాకు.

"అందుకే అమ్మా! వీలైనంత త్వరగా ఆయనకు నువ్వీ విషయం చెప్పాలి అండ్ ఒప్పించాలి. ఎలా డీల్ చేస్తావో నాకు తెలీదు..."

"వాళ్ళెవరో, ఏమిటో వివరాలేమైనా తెలుసుకున్నావా?"


"ఊహుఁ.... తెలుసుకుంటాను. ముందు నువ్వు సరేనంటే నాకు సగం సపోర్టు దొరికినట్టే..."


"ఆయన కాస్త మంచి మూడ్‌లో ఉన్న సమయం చూసి చెబుతాను. నువ్వీలోగా, ఆ అమ్మాయి తల్లిదండ్రుల వివరాలూ గట్రా తెలుసుకో..."

"థ్యాంక్సమ్మా!"

"ఒరేయ్ రవీ! పేరేంటన్నావ్?"

"సరయు..."



* * *

సరయు కోసం వాళ్ళ కాలేజీకి వెళ్ళాను.

అంతకుముందు సరయుతో పాటు చూసిన ఒకమ్మాయి కనిపిస్తే అడిగాను. "సరయు ఎక్కడ?" ఆ అమ్మాయి నన్ను గుర్తించినట్టుగా నవ్వి "తనీ రోజు రాలేదు..." అంది.

"రాలేదా? ఏం?"

"తెలీదు".

"వాళ్ళిల్లు ఎక్కడో తెలుసా మీకు?"

"పటమట. ఈనాడు ఆఫీసు పక్క సందులోంచి వెళ్ళి..." ఆమె చెప్పింది గుర్తు పెట్టుకున్నాను.

ఆ అడ్రస్ ప్రకారం వెతుక్కుంటూ వెళ్ళాను ఆ ఇంటికి. "సరయు అని ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనలియర్ చదువుతోంది, వాళ్ళిల్లు ఇదేనాండి?" పక్క పోర్షన్‌లో ఒకావిడను అడిగాను. ఇదేనన్నట్లు తలూపి "మీరెవరు?" అనడిగింది అనుమానంగా నా వైపు చూస్తూ.

"లేరా వాళ్ళు? తాళం వేసుందే..." అడిగాను.

"మేం ఒంగోలు వెళ్ళి ప్రొద్దున్నే వచ్చాం. మాకు తెలీదు" ఆవిడ సమాధానంతో నిస్సత్తువ ఆవహించేసింది నన్ను. శరీరంలోని ప్రాణశక్తి ఆవిరైపోయిన ఫీలింగ్ కలిగింది.

* * *

విజయవాడలో ప్రొబేషనరీ పీరియడ్ అయ్యాక, హైదరాబాద్‌కి బదిలీ అయ్యింది నాకు. రెండేళ్ళు గడిచాయి. హైదరాబాద్‌లో ఒక రోజు సాయంత్రం మినెర్వాలో కాఫీ తాగుతూ కూర్చున్నాను. యథాలాపంగా తల తప్పిన నేను రెండు టేబుల్స్‌కి అవతల కూర్చున్న ఒక అమ్మాయిని చూడగానే రక్తం అంతా ఒక్కసారిగా ముఖంలోకి చిమ్మినట్టు ఒక ఉద్వేగం కలిగింది. ఆమె సరయు! రెండేళ్ళ తర్వాత మళ్ళీ అదే ఆమెని చూడడం. క్షణమాలస్యం చేయకుండా దిగ్గున లేచి వెళ్ళాను అక్కడకు. సరయు నన్ను చూసింది.

* * *

"నేను రవిని విజయవాడ..."

"హలో!" అంది చాలా క్యాజువల్‌గా.

"మీ అమ్మగారా?" సరయు పక్కనున్న ఒక పెద్దావిడనుద్దేశించి అడిగాను.

"అవును. బావున్నారా?" ఆమెకెదురుగా కూర్చున్నాను.

"మీరెలా ఉన్నారు?"

"ఫైన్ అంది నవ్వి. "అమ్మా! ఈయన రవి అని ఏదో బ్యాంక్‌లో పనిచేస్తున్నారు. విజయవాడలో ఒక చోట పరిచయమయ్యారు" తల్లికి పరిచయం చేసింది సరయు.

"నమస్తే అండీ..."' వినయంగా అన్నాను ఆవిడను చూసి. "హైదరాబాద్ ఎప్పుడొచ్చారు?" మళ్ళీ సరయు వైపు తిరిగి అడిగాను.

"రెండేళ్ళయింది వచ్చి."

"నేనక్కడ మీ ఇంటికి వెళ్ళాను. లేరు. అసలెందుకిక్కడికి వచ్చేశారు అంత సడెన్‌గా?"

సరయు విజయవాడ నుంచి అంత హఠాత్తుగా ఇక్కడకు రావడానికి గల కారణం తెలియగానే, ఒక రాకెట్ లాంచర్ ఛాతీలోంచి దూసుకెళ్ళినట్లయింది నాకు!

* * *

ఆ సాయంత్రం సరయులో ఏదో తెలీని సంతోషం పొంగుతోంది. "నిన్న మిమ్మల్ని చూసిందగ్గర నుంచీ నా మనసదోలా అయిపోయింది. అయ్ థింక్ అయ్ లవ్ యు..." ఆ మాటలు గుర్తొస్తున్నాయి.

ఆ రోజు స్పోర్ట్స్ డ్రెస్‌లో టెన్నిస్ ప్రాక్టీసు చేస్తోంది. హుషారుగా. అప్పుడు అకస్మాత్తుగా ఆమె కుడి కాలు బలహీనపడి పోతున్నట్లనిపించ సాగింది. రవళి సర్వీస్ చేసిన బంతిని కొట్టాలని బ్యాట్‌ని గట్టిగా పట్టుకుని అడుగు ప్రక్కకు వెయ్యబోయింది. అంతే! కుడికాలు మడత పడిపోయినట్లుగా కూలిపోయింది ఆమె శరీరం క్రింద. హాస్పిటల్‌లో నిర్ధారణైందేమిటంటే సరయుకి బోన్ క్యాన్సర్! కుడి కాలును పూర్తిగా తీసేయాలి. అదే రోజు రాత్రి హైదరాబాద్‌కి బయలుదేరి వచ్చేశారు. వారం రోజుల తర్వాత కుడి కాలుని యాంప్యుటేట్ చేసేశారు మెడ్విన్‌లో.

కాలు తీసేసిన ఆర్నెల్ల తరువాత ఒకసారి


## రవీనా ప్రజాసేవ!

ఒక్క పలచని భామ రవీనాటాండన్ గుర్తుందా? చేతిలో సినిమాల్లేక 'నేను ప్రజాసేవ చేస్తున్నానోచ్' అంటూ కనిపించిన వారికల్లా దంచేస్తోందట ఈ భామామణి. 'ఏంటి నువ్వు చేసే ప్రజాసేవ?' అని ఎవరైనా అడిగితే " ఒక పత్రికలో పాఠకులడిగిన ప్రశ్నలకి సమాధానాలిస్తున్నాను"అంటూ పోజు కొట్టిందట. 'ఇదా ఈమె చేసే ప్రజాసేవ!' అంటూ మూతులు తిప్పుకుంటున్నారు ముంబాయి జనాలు.



## పబ్లిసిటీ కోసం పాట్లు!

'తిరిగే కాలు, తిట్టే నోరు ఊరుకోవని' ఓ సామెత ఉంది. అదే విధంగా నిత్యం వెలుగు జిలుగుల కాంతుల్లో బిజీగా వున్నవాళ్ళు ఒక్కసారిగా దూరమైన బాధగానే ఉంటుంది. సినిమాల్లో అవకాశాల్లేక, ఏం చేయాలో పాలుపోని, బందరు లడ్డు లాంటి భామ రాణీముఖర్జి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇక్కడున్న ఫోటో ఒక విదేశీ పత్రిక కోసం తీశాడట ఓ ఫోటోగ్రాఫర్. ఈ ఫోటోని కవర్‌పేజీపై వేసి పబ్లిసిటీ ఇవ్వాలంటూ కొన్ని పత్రికలపై ఒత్తిడి తెచ్చిందట రాణీముఖర్జీ. తనకు తెలిసిన (ఎలా తెలుసో??) రాజకీయనాయకుల చేత కూడా ఒత్తిడి తెచ్చి మరీ ఈ ఫోటో ప్రచురించమని చెబుతోందట.



సరయుని ట్రీట్ చేస్తున్న డాక్టరు, ఆమె కుడి వక్షాన్ని బయాప్సీ చేయిస్తే అక్కడ క్యాన్సర్ ఉన్నట్లు తేలింది. పది రోజుల తర్వాత ఎడమ వక్షాన్ని కూడా బయాప్సీ చేయమని సూచించాడా డాక్టర్. ఆయన అనుమానం నిజమే. బైలేటరల్ మాస్టెక్టమీ చేయాలి. అంటే రెండు రొమ్ములనీ తొలగించాలి అని డాక్టర్ చెప్పినప్పుడు పంటి బిగువున బాధను ఆపుకుంది.

"అయినా కూడా నేను పిల్లల్ని కనొచ్చు కదా!" అంది స్నేహితురాళ్ళతో.

ఆపరేషన్ అయ్యింది.

ఆ తర్వాత నుంచి మొదలైన కెమోథెరపీ ఆమెను విపరీతంగా బలహీనపర్చేసింది. ఒక రాత్రి ఒంటరిగా గదిలో ఉన్నప్పుడు అద్దం ముందు నగ్నంగా నిల్చుని, తన్ను తాను పరిశీలనగా చూసుకుంది. ఛాతి మీద రెండు వైపులా మచ్చలు. కుడి కాలు స్థానంలో శూన్యం, తనున్న పరిస్థితికి మనసుని రాజీ పరిచేలా రెండు నిమిషాలలో అద్దంలోని తన ప్రతిబింబాన్ని చూస్తూ ఉండిపోయింది.



ఆ రాత్రే అందరూ నిద్రపోయాక, గుప్పెడు నిద్ర మాత్రల్ని మింగేసింది. కానీ వెంటనే బలవంతంగా తన్ను తాను చంపుకోవటం పిరికితనం అన్న స్పృహ కలిగింది. టెన్నిస్ ఆడేటప్పుడు ఓటమి కోరల్లో చిక్కుకున్నప్పుడు కూడా మనోధైర్యం కోల్పోక పట్టుదలగా ఆఖరి వరకు పోరాడే తనలోని ఫైటర్‌కి ఆత్మహత్య పిచ్చిమనిషిలా తోచింది. వెంటనే తల్లిని నిద్ర లేపి హాస్పిటల్‌కి తీసుకెళ్ళమంది.

* * *

తనలోని డిప్రెషన్‌ని తట్టుకోవటం కోసం కెన్నెల్ నుంచి ఒక కుక్కపిల్లని తెప్పించుకుంది. దాని తోడు, ఆమెలోని శూన్యాన్ని కొంత తగ్గించిందనే చెప్పాలి. 'వైటీ' అని పిల్చేది దాన్ని.

కానీ ఒక్కొక్కటిగా కోల్పోవడం అన్నది అక్కడితో ఆగలేదు. డాక్టర్లు ఒక రోజున చెప్పారు. తనకు మెటాస్టాటిక్ బ్రెస్ట్ క్యాన్సర్ అనీ, అది వెన్నుపూసల్లోకి పాకిపోయిందనీ!

* * *

సరయు పరిస్థితి తెల్సుకున్న నాకు గొంతు పూడుకుపోయింది. ఆ రోజు విజయవాడలో రోడ్

## నేల క్లాసులో 'ఎన్.టి.ఆర్'

విడుదలైన అన్ని కేంద్రాల్లోనూ మాస్ చేత ఓహో అనిపిస్తున్న 'సింహాద్రి' సినిమాని, తన అభిమానుల మధ్య నేల క్లాసులో చూడాలనిపించిందేమో ఎన్.టి.ఆర్.కి. హైదరాబాద్‌లోని ఓ థియేటర్‌లో నేల క్లాసులోకెళ్ళి 'సింహాద్రి' సినిమా చూశాడట ఎన్.టి.ఆర్. అభిమానులు గుర్తు పట్టకుండా, మంకీక్యాప్ వేసుకెళ్ళి మరీ వారి మధ్య కూర్చున్నాడట. తన పాటలకీ, డైలాగులకీ అభిమానుల ఈలలు, చప్పట్లు విని ఉబ్బితబ్బిబ్బయ్యాడట. అంతకు ముందుగా భూమిక కూడా అదే థియేటర్లో బుర్ఖా వేసుకుని సినిమా చూసిందట! అభిమానులు గుర్తు పడితే ఏం చేయాలో అర్థం కాక థియేటర్ వాళ్ళు తలలు పట్టుక్కూర్చున్నారట!

మీద మొట్టమొదటిసారి చూసిన సరయు నా కనుల ముందు కదిలింది ఓ క్షణం. ఒక పెద్ద పర్వతం నా గుండెల మీద నిలిచినట్లయి ఊపిరాడనట్లుగా ఉంది. సరయు కాలివైపు చూసే ధైర్యం చాలడం లేదు. నిశ్శబ్దంగా, ఒక్క మాటైనా మాట్లాడకుండానే మౌనంగా అక్కడ నుంచి బయటకు వచ్చేశాను.

* * *

ఉదయం పది గంటలు.

బాల్కనీలో కూర్చుని ఉంది సరయు. ఒళ్ళో నైటీ. ఆమె చేతి వేళ్ళు నైటీ మెడ మీద జుట్టుని నిమురుతున్నాయి. "హాయ్" అంటూ దగ్గరకు వెళ్ళి పలకరించాను. సరయు ముఖంలో ఆశ్చర్యం. "కూర్చోండి" కుర్చీ చూపించింది. "ఊం.." అంటూ ఆమె చేతికొకటి అందించాను. "ఏంటి?" అంది నేనందించిన కవర్‌ని విప్పుతూ.

"చూడండి" అన్నాను. ఆమె ముఖంలోకే తదేకంగా చూస్తూ.

ఆ కవర్‌లో ఉన్నది శుభలేఖ. 'సరయు వెడ్స్ రవి' అన్న పెద్ద పెద్ద అక్షరాల్ని చూసి దిగ్భ్రాంతిగా నా వైపు చూసింది. "ఫిబ్రవరి ఫోర్టీన్త్ వాలెంటైన్స్ డే. ఆ రోజు మంచి ముహూర్తం ఉందిట" చెప్పాను.

"మీ.. మీ... మీరేం మాట్లాడుతున్నారండీ? అసలు స్పృహలోనే ఉన్నారా? లేక నామీదేదైనా క్రూయెల్ ప్రాక్టికల్ జోకా?"

"ఏం నన్ను చేసుకోవటం మీకిష్టం లేదా?"

"... .... ..."

"అయ్ లవ్ యూ సరయు. అయ్ లవ్ యు ఫ్రం ది వెరీ కేరాఫ్ మై హార్ట్" సరయు కన్నుల్లోంచి జలజలా నీళ్ళు రాలడం నేను చూశాను.

* * *

హాస్పిటల్‌లో కెమోథెరపీ జరుగుతుండగా, సరయు బెడ్ అంచు మీద కూర్చుని ఉన్నాన్నేను.

## నేటి మానవుడు

వేదం వల్లె వేసినా మాటల్లో
పనసల తీయదనం కురిపించడు
ఖురాను చదివినా
పరులకు టోపీ పెట్టడం మానడు!
బైబిలు పఠించినా
ఎదుటి వాని గుండెల్లో
మేకులు కొట్టక ఊరుకోడు
ఎవడు??...

\- కె. అశోక్‌బాబు, కె. కిశోర్‌బాబు

కెమో రక్తనాళంలోకి ఎక్కుతోంది.

"ట్యూమర్ మార్కర్స్ ఇంతకు ముందుకంటే బెటర్‌గా ఉన్నాయి" డాక్టర్ చెప్పాడు నాతో.

"... అయినా ప్రోగ్రెసివ్ ప్రకారం, ఒక ఇయర్! ఒక్క సంవత్సరం వరకూ బ్రతుకుతుంది? ఏదైనా ఛాన్స్ ఉంటే మాగ్జిమం ఐదేళ్ళు... అంతే..."

డాక్టర్ వెళ్ళాక చెప్పాను సరయు చేయి పట్టుకుని "సరయూ! నాకు తెల్సు. ఇదంతా ఏదో ఒక రోజు విషాదంగా ముగుస్తుందని. అయినా నాకు బాధ లేదు. ఇప్పుడు నేను సంతోషంగా ఉన్నాను. ప్రేమించిన నువ్వు నా పక్కనున్నావ్. ఎప్పుడో ఏదో జరుగుతుందన్న భయం కంటే ప్రస్తుతం నాకు ముఖ్యం. ఎన్ని రోజులున్నాయి మనికింకా. ప్రతి నిమిషాన్నీ ఓ పండుగ చేస్తాను. నమ్మశక్యం కానంత సంతోషంతో నిన్ను నింపుతాను. అయ్ లవ్ యు కన్నా" ఒక తండ్రిలా, ఒక నిజమైన ఆత్మబంధువులా, సరయు తలను వేళ్ళతో నిమురుతూ చెప్పాను. స్థిరంగా నిజాయితీగాను, ఆర్ద్రతతో పెల్లుబికిన కన్నీటి బిందువు సరయు చెంపను తడుపుతూ క్రిందకి జారుతుంటే వేలి కొనతో తుడిచాను.

* * *

ఫిబ్రవరి 14.

కంచిపట్టు చీర కట్టుకుంది ఆ రోజు సరయు. కళ్ళల్లో ఏదో సంతోషపు కాంతి వెన్నెల్లా కురుస్తోంది. రిజిస్ట్రార్ ఆఫీసులో సింపుల్‌గా మా వివాహం జరిగింది. మా అమ్మ, నాన్న సరయు తల్లిదండ్రులు, నా కొలీగ్స్ కొంతమంది, సరయు స్నేహితురాళ్ళు వచ్చారు. అందరి కళ్ళలోనూ చెమ్మ. బాధతో వచ్చిన కన్నీళ్ళు, జాలితో వచ్చిన కన్నీళ్ళు, ఆనందంతో వచ్చిన కన్నీళ్ళు. మా అమ్మ కళ్ళల్లోవి మాత్రం నన్ను చూసి గర్వపడటం వలస వచ్చినవే అని నాకు తెలుసు.

"ఏ స్వార్థ చింతనా లేకుండా కేవలం ప్రేమ కోసమే ప్రేమ అన్నట్లు, లవ్ ఫర్ ది సేక్ ఆఫ్ లవ్ అన్నట్టు... ఆ అమ్మాయిని పెళ్ళాడాడు అతను. "నా కొలీగ్ ఎవరితోనో చెబుతున్న మాట సరయు విన్నది. పెళ్ళి బట్టల్లో నూతన వధూవరులుగా, అడుగులో అడుగు వేస్తూ నేనూ నా భార్యా ముందుకు కదిలాం. మేము కల్సి బ్రతకబోయే మిగతా జీవితానికిది తొలి రోజు అనుకుంటూ....

* * *

"సర్! సి.ఎం. గారొచ్చేశారు" ఒక రీసెర్చర్ నా దగ్గరకొచ్చి చెప్పిన మాటలతో, జ్ఞాపకాల అలల్లోంచి బయటికి వచ్చాన్నేను. సి.ఎం.గార్ని సాదరంగా ఆహ్వానిస్తూ ముందుకు కదిలాను. 45 నిమిషాల పాటు కొనసాగిందా కార్యక్రమం.

తెల్లటి సూట్‌లో, అందంగా, హుందాగా ఉన్న ఒక కుర్రాడు నా దగ్గరకు వచ్చాడు. సి.ఎం. నిష్క్రమించగానే, అతని వైపు ఏమిటన్నట్టు చూశాను. "డాడీ! నువ్వు కన్న కల నెరవేరిన రోజిది" నా కొడుకు నాతో అంటున్నాడు. అచ్చం నా సరయు పోలికలతో పుట్టిన మానస్ చెబుతున్నది వింటున్నాను.

"నేను... చదివిన చదువూ, నా మేధస్సూ అంతా, కేన్సర్ రోగుల సేవకే ఉపయోగిస్తాను డాడీ. మీ కొడుగ్గా నా నుంచి మీరేం ఆశించి నన్నింతవాడిని చేశారో, దాన్ని వమ్ము చేయను" స్థిరంగా ఉంది వాడి గొంతు.

వీడికి జన్మనిచ్చిన రోజునే సరయు కన్ను మూసింది. సరయు మీది నా ప్రేమను ఓ ఆశయంగా మార్చుకుని, నా బిడ్డను గొప్ప ఆంకాలజిస్టుగా మలచి, అహర్నిశలూ ఎంతో శ్రమించి ఈ హాస్పిటల్‌ని రూపొందించాను. వాడి చేతిని ఆప్యాయంగా నొక్కి, హాస్పిటల్ భవనం ముందున్న 'సరయు కేన్సర్ రీసెర్చి సెంటర్' అన్న అక్షరాల వంక తదేకంగా చూస్తూ నిలబడిపోయాను. *

